


గురువారం 28 మే 2026 పేజీలు : 10

# అకాల వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యం...



- మనోహరాబాద్ దండుపల్లి వద్ద కొనుగోలు కేంద్రం వద్ద అధికారులకు నిరసన సెగ
- సరైన సమయానికి ధాన్యం కొనుగోలు చేయకపోవడమే అధికారం నిర్లక్ష్యమే ఉంటున్న రైతు లు
- తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్
- తాసిల్దార్ డౌన్ డౌన్ ఆర్డిఓ డౌన్ డౌన్ అంటూ రైతుల నినాదాలు

# గీతంలో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీ.ఎడ్.కు శ్రీకారం

దహైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 2026 -27 విద్యా సంవత్సరం నుంచి నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ఐటీఈపీ)ను ప్రారంభిం చనుంది. ఈ కార్య క్రమం ద్వారా బి.ఏ.-బి.ఎడ్., బి.ఎస్సీ. -బి.ఎడ్. డ్యూయల్ డిగ్రీ కోర్సులను అందిం చను న్నట్లు స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ వెల్లడించారు. భారత జాతీయ విద్యా విధానం-2020లో భాగంగా ఈ కోర్సులను ప్రవేశపెడు తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ అనంతరం విద్యార్థులకు ఒకేసారి సబ్జెక్టు పరిజ్ఞానం, వృత్తిపరమైన బోధనా నైపుణ్యాలను అందించేలా ఈ కోర్సును రూపొందించినట్లు ఆమె పేర్కొన్నారు.



# రైతుల మధ్య తోపులాట.. స్వల్ప లాఠీఛార్జ్..

# సొసైటీ అవినీతిపై అధికారులను నిలదీసిన రైతులు

**కల్హే ర్. 27..మే.ప్రజా జ్యోతి** దసంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కల్హే ర్ సంయుక్త సిర్గాపూర్ మండలం బొక్కస్ గాంలో రైతుల ఆందోళన ఉద్రిక్తతకు దారి తీసింది. సొసైటీ (పాక్స్ )లో అవినీతి జరిగిందని ఆరోపించిన వ్యక్తి ఎవరని రైతులు అధికారులను నిలదీసి ప్రశ్నించారు. ఈ విషయంలో మరో వర్గానికి చెందిన రైతులు వాదోపవాదనలకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. రైతుల మధ్య తోపులాట జరిగింది. దీంతో పోలీసులు రంగంలోకి వచ్చి, వారికి సముదాయించిన వినకపోవడంతో స్వల్ప లాఠీఛార్జ్ చేశారు. దీంతో రైతులు మరింత ఆగ్రహించారు.సిర్గాపూర్: పాక్స్ కార్యాలయాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్ బొక్కస్గాం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి బుధవారం సందర్శించారు. స్థానిక పాక్స్ పనితీరు సరిగా లేకపోవడం, అవినీతి జరిగినట్లు వచ్చిన ఫిర్యాదులపై ఆమె పరిశీలన చేపట్టారు. ఈ విషయంపై మంగళవారం తహశీల్దార్ కూడా విచారణ జరిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ మరోసారి కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు.రైతుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం: ఖేడ్ సబ్ కలెక్టర్ రైతులు చెప్పిన ఇబ్బందులు, సమస్యలను నమోదు చేసుకున్నామని త్వరలో పరిష్కరిస్తామని ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి అన్నారు. బొక్కస్ గాంలో ఆమె మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జొన్నల కాంట నిర్వహణ సొసైటీ ద్వారా జరపాలనే విషయాన్ని పరిగణలోకి తీసుకుంటామన్నారు. వాహనాల కొరత లేకుండా చూస్తామని చెప్పారు. రైతుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరిస్తామన్నారు.





# భూమి ఆరోగ్యమే రైతు ఆర్థిక భద్రతకు పునాది

**నేల ఆరోగ్యం కాపాడితేనే రైతు భవిష్యత్ భద్రం**

**పంట గడ్డి కాల్చివేతపై వ్యవసాయ అధికారుల హెచ్చరిక**

**వ్యవసాయ అధికారులు ఝాన్సీ, కవిత**







**వెల్దుర్తి-మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) మే 27:** పంట కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయిన వరి, మొక్కజొన్న గడ్డి వంటి పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల నేల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని ఉమ్మడి మండలాల వ్యవసాయ అధికారులు ఝాన్సీ మరియు కవిత హెచ్చరించారు. పొలాలను త్వరగా శుభ్రం చేయాలనే ఉద్దేశంతో రైతులు పంట గడ్డిని కాల్చడం చేస్తున్నప్పటికీ, దీని ప్రభావం భూమి సారవంతం, పంట దిగుబడి మరియు పర్యావరణంపై తీవ్రంగా పడుతుందని తెలిపారు. కాల్చివేత కారణంగా నేలలోని సేంద్రియ కార్బన్ పూర్తిగా నశించి, నేల సారవంతం తగ్గిపోతుందని పేర్కొన్నారు. అలాగే ప్రయోజనకరమైన సూక్ష్మజీవులు, వానపాములు, బ్యాక్టీరియా, శిలీంధ్రాలు అధిక ఉష్ణోగ్రతల వల్ల నశించి, నేల జీవక్రియలు మందగిస్తాయని అన్నారు. దీని ఫలితంగా పోషకాల చక్రం దెబ్బతిని, భూమి ఉత్పాదకత తగ్గిపోతుందని వివరించారు.పంట గడ్డి కాల్చడం వల్ల నత్రజని, గంధకం వంటి ముఖ్య పోషకాలు వాతావరణంలో కలిసిపోతాయని, ఫాస్ఫరస్, పొటాషియం కూడా కొంత మేర నష్టపోతాయని తెలిపారు. దీంతో రైతులు రసాయన ఎరువులపై అధికంగా ఆధారపడాల్సిన పరిస్థితి వస్తుందని చెప్పారు. అదేవిధంగా నేల గట్టిపడి నీరు ఇంకే సామర్థ్యం తగ్గిపోవడం, తేమ త్వరగా ఆవిరైపోవడం వంటి సమస్యలు కూడా ఎదురవుతాయని వివరించారు.పర్యావరణ పరంగా కూడా పంట గడ్డి కాల్చడం ప్రమాదకరమని, వాయు కాలుష్యం, పొగమంచు, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలు పెరిగి ప్రజల్లో శ్వాసకోశ సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. ముఖ్యంగా కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలవుతాయని పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చకుండా మల్చింగ్, కంపోస్టింగ్, మట్టిలో కలపడం, హ్యాపీ సీడర్/సూపర్ సీడర్ వినియోగం, బయో డీకంపోజర్ స్ప్రేలు వంటి సుస్థిర పద్ధతులను రైతులు పాటించాలని సూచించారు. ఈ విధానాలు నేల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా పంట దిగుబడులను కూడా పెంచుతాయని తెలిపారు.చివరగా రైతులు పంట గడ్డి కాల్చే అలవాటును మానుకుని, భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించే దిశగా ముందుకు రావాలని మండల వ్యవసాయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# అంతా నాన్నే... శభాష్ కూతుళ్లు

**పోలీసు ఉద్యోగ బాధ్యతల మధ్య కుమార్తెల భవిష్యత్తుకు బాటలు వేసిన నాన్న**

**తండ్రి కలలకు రూపం ఇచ్చిన కుమార్తెలు**

**కష్టం, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమే**

**ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచిన తాజుద్దీన్**

**ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఇద్దరు కుమార్తెలను ఘనంగా సన్మానించిన ఎస్పీ.డి. వి.శ్రీనివాస రావు**



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 27:** కలలు కనడం ప్రతి ఒక్కరికీ సాధ్యం... కానీ ఆ కలలను నిజం చేయడానికి జీవితాన్నే అంకితం చేసే తల్లిదండ్రులు చాలా అరుదు. అలాంటి ఓ తండ్రి కష్టం, పట్టుదల, త్యాగానికి ప్రతీకగా నిలిచిన సంఘటన మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో హృదయాలను హత్తు కుంది.మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎండీ తాజుద్దీన్ కుమార్తెలు డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు ఎంబీబీఎస్ పూర్తి చేసిన సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు వారిని జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వా నించి ఘనంగా సన్మా నించారు. చిన్న గ్రామమైన చేగుంటలో జన్మించి, సాధారణ కుటుంబ పరిస్థితుల్లో పెరిగిన ఈ ఇద్దరు కుమార్తెలు స్థానిక పాఠశాలలోనే చదువుకుని, అనంతరం ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లి కఠోర శ్రమతో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతంలో పరిమిత వనరులు ఉన్నప్పటికీ పట్టుదలతో ముందుకు సాగి వైద్య విద్యను పూర్తిచేయడం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు ఉద్యోగం అంటే నిత్యం ఒత్తిడి, బాధ్యతలు, కుటుంబానికి దూరంగా సేవలు. అలాంటి పరిస్థితుల్లో కూడా తన కుమార్తెల భవిష్యత్తు కోసం ఎండీ తాజుద్దీన్ చేసిన కృషి అభినందనీయము. తండ్రి కలలను పిల్లలు నిజం చేసిన ఈ ఘటన ప్రతి కుటుంబానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు భావోద్వేగానికి గురయ్యారు. మా కలలను నిజం చేయడానికి మా నాన్న ఎన్నో కష్టాలు పడ్డారు. పని ఒత్తిడి ఎంత ఉన్నా, మమ్మల్ని చదివించాలనే తపన ఆయనలో ఎప్పుడూ తగ్గలేదు. హైదరాబాద్ నుంచి మెదక్ వరకు రాత్రింబవళ్లు ప్రయాణాలు చేసినా, అలసటను బయటపెట్టలేదు. మాకు ధైర్యం చెప్పి, ముందుకు నడిపించారు అని కన్నీటి కళ్లతో తెలిపారు. మా కోసం తన సంతోషాలను పక్కన పెట్టి, మా భవిష్యత్తు కోసం ప్రతి క్షణం కష్టపడ్డారు. ఈ రోజు మమ్మల్ని సమాజం డాక్టర్లు అని గౌరవిస్తే... ఆ గౌరవానికి అసలైన అర్హుడు మా నాన్నే. మా విజయాల వెనుక ఉన్న ప్రతి కష్టం ఆయనదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలెందర్, ఆర్ఎసై నరేష్, రైటర్ శ్రవణ్, సిబ్బంది ఉన్నారు.

## కలెక్టరేట్ ముందు రైతుల నిరసన

**ట్రాక్టర్లతో తరలివచ్చి బైఠాయించి భారీ ధర్నా**

**తడిసిన ధాన్యం సైతం కొంటాం**

**అదనపు కలెక్టర్ నగేష్ హామీ**





**మెదక్ (ప్రజాజ్యోతి) మే 27 :** రాత్రి కురిసిన అకాల వర్షానికి తూకం వేసిపెట్టిన వేల బస్తాల ధాన్యం కొనుగోలు కేంద్రం లో పేరుకుపో యిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని డిమాండ్ చేస్తూ బుధవారం హవేలీ ఘణ పూర్ మండలం సర్దన గ్రామానికి చెందిన రైతులు ట్రాక్టర్లో తరలి వచ్చి మెదక్ కలెక్టరేట్ లో ఆందోళన చేపట్టారు..రైతుల సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేశారు.తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలనీ నినాదాలు చేశారు..లారీలు, గన్ని సమస్య ను అదిగమించి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని కోరారు.సర్దన కొనుగోలు కేంద్రం లో 20 శాతం మాత్రం తూకం జరిగింది.. మిగిలిన 80 శాతం ధాన్యన్ని అలాగే ఉందని రైతులు అగ్రహాం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న అదనపు కలెక్టర్ నగేష్ ధర్నా చేస్తున్న రైతుల వద్దకు వచ్చి లారీలు పంపించి ధాన్యాన్ని త్వరితగతిన తూకం వేస్తామని చెప్పడంతో రైతులు ధర్నా విరమించారు.. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని రైతులు ఎవరు ఆందోళన చెందొద్దని అదనపు కలెక్టర్ నగేష్ రైతులకు హామీ ఇచ్చారు.

## రైతన్న ఆగమాగం అర్ధరాత్రి అకాల వర్షం..

**తడిసి ముద్దయిన ధాన్యం**

**తరుగు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలి**

**అధికారులు స్పందించకుంటే ఆందోళన చేపడతాం.. రైతులు**



**కొల్చారం,( ప్రజాజ్యోతి): మే 27 :** మంగళవారం అర్ధరాత్రి నుండి బుధవారం ఉదయం వరకు కొల్చారం మండలంలోని రంగంపేట, సంగాయిపేట, పైతర, తుక్కాపూర్ కోనాపూర్ వైమాందాపూర్ గ్రామాలలో ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసి రైతన్నలు ఆగమాగం అయ్యారు. ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం రాశులు, తూకం వేసిన ధాన్యం బస్తాలు తడిసి ముద్దయ్యాయి.ధాన్యం రాశుల కుప్పల చుట్టూ నీరు చేరింది. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ యజమానుల నిర్లక్ష్య మూలంగా 10 రోజుల క్రితం వేసిన ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాలలోనే ఉన్నాయని తూకం వేసిన 24 గంటల్లో ధాన్యం బస్తాలను మిల్లుకు తరలిస్తామన్న జిల్లా అధికారులు 10 రోజుల క్రితం తూకం వేసిన ధాన్యం తరలించడానికి లారీలు పంపాలని రైతులు మొరపెట్టుకున్నప్పటికీ స్పందించకపోవడం కారణంగానే తూకం వేసిన ధాన్యం బస్తాలు తడిసిపోయాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యం ఎలాంటి తరుగు లేకుండా మిల్లులకు పంపించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# అకాల వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యం...







- మనోహరాబాద్ దండుపల్లి వద్ద కొనుగోలు కేంద్రం వద్ద అధికారులకు నిరసన సెగ
- సరైన సమయానికి ధాన్యం కొనుగోలు చేయకపోవడమే అధికారం నిర్లక్ష్యమే ఉంటున్న రైతు లు
- తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్
- తాసిల్దార్ డౌన్ డౌన్ ఆర్డిఓ డౌన్ డౌన్ అంటూ రైతుల నినాదాలు
- చేతికొచ్చిన పంట కళ్ళలోనే తడిసి ముద్దవ్వడంతో కన్నీరు మున్నీరవుతున్న రైతులు

**మనోహరాబాద్, మే 27 (ప్రజా జ్యోతి)** కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం ఆరబోసిన అకాల వర్షానికి తడిసి ముద్దైన ధాన్యం అన్నదాతలకు శాపంగా మారిందని రైతులు విలవిల గోసలు వెలదీస్తున్నారు. అకాల వర్షానికి తడిసి ముద్దవ్వడంతో ధాన్యం తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజామున వరకు కురిసిన వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో తాసిల్దార్ రాగానే తాసిల్దార్ డౌన్ డౌన్ అంటూ అన్నదాతలు నినాదాలు గుర్తించారు. వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని తాసిల్దార్ ఆర్డీవోలపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతోనే సమయానికి ధాన్యం కొనుగోలు చేయకపోవడం వర్షం వచ్చే సూచనలు ఉన్నాయని తెలిసిన అధికారులు నిద్రమత్తులో జోగి రైతులను రోడ్డుపాలు చేశారని అన్నదాతలు అధికారులపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తాసిల్దార్ ను రైతు విలువ అంటే ఏందో తెలిసేటట్లుగా బుధవారం రోజంతా అక్కడ కూర్చోబెట్టి రైతుల బాధలు ఎట్లా ఉంటాయో చూడాలని తాసిల్దారును కొనుగోలు కేంద్రం నుంచి వెళ్లకుండా అడ్డుకొని అక్కడే ఉండి రైతుల బాధలు చూడాలని రైతులు పట్టుకేసుకుని కూర్చున్నారు. ఓ పక్క ప్రభుత్వం వద్ద కొనుగోలు చేస్తున్నామని నమ్మబలికి బాటలు చెబుతూ అధికారులు ఆఫీసులకే పరిమితమై కొనుగోలు కేంద్రాలను సరిగ్గా పరిశీలించకుండా రైతులను చిన్నచూపు చూశారని రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. వరి ధాన్యం వీలైనంత త్వరగా కొనుగోలు చేయకపోతే జాతీయ రహదారిపై ధర్నాలు రాస్తారోకోలు తప్పవని అధికారులకు హెచ్చరికలు చేశారు..

# రైతుల గోస ప్రభుత్వానికి వినిపించడంలేదా





మమ్మల్ని పట్టించుకునే నాథుడే లేడా..

కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా ధాన్యం.. రోడ్డుపై నిరసనకు దిగిన రైతులు

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 27:** మెదక్ జిల్లాలో రైతుల ఆవేదన రోజు రోజుకీ పెరుగుతోంది. ఎన్నో కష్టాలు పడి, అప్పులు చేసి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వారాల తరబడి నిలిచిపోవడంతో అన్నదాతలు తీవ్ర నిరాశలో మునిగిపోతున్నారు. గత కొన్ని రోజులుగా కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంతో రైతులు కేంద్రాల చుట్టూ తిరుగుతూ ఆందోళన చెందుతున్నారు. పొలం నుంచి ధాన్యాన్ని తెచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసిన రైతులు, ఇప్పుడు ఆ ధాన్యాన్ని వర్షం నుంచి కాపాడుకోవడానికే రాత్రింబవళ్లు కాపలా కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంగళవారం కురిసిన అకాల వర్షం రైతుల గుండెల్లో మరింత కలవరాన్ని నింపింది. కేంద్రాల్లో నిల్వ ఉంచిన వరి ధాన్యం వర్షానికి తడిసి ముద్దవడంతో రైతుల కష్టమంతా నీటిలో కలిసిపోయినట్టైంది.పంట పండించడానికి నెలల తరబడి శ్రమించాం, కానీ అమ్ముకునే సమయానికి ప్రభుత్వ నిర్లక్ష్యంతో నష్టపోతున్నాం. మా కష్టానికి ఇదే ఫలితమా ఇంకెన్నాళ్లు ఈ కేంద్రాల చుట్టూ తిరగాలి అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని చూస్తూ పలువురు రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు సమస్యను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ రైతులు రోడ్డెక్కి నిరసన చేపట్టారు. కొనుగోలు కేంద్రాల వద్ద బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు రైతులు ధాన్యం సంచులకు నిప్పు పెట్టి తమ నిరసనను తెలియజేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులు మాట్లాడుతూ, ధాన్యం తడిస్తే నష్టాన్ని ఎవరు భరిస్తారు, రైతుల గోస ప్రభుత్వానికి వినిపించడంలేదా అంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో వెంటనే లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కోరుతున్నారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతు ఏడిస్తే దేశం ఏడుస్తుంది అని పేర్కొంటూ, అన్నదాతల కష్టాన్ని ప్రభుత్వం అర్థం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కూడా కోరుతున్నారు.

## నారిమణుల సంతోషమే గ్రామానికి రూపాంతరం



**నర్సాపూర్(ప్రజాజ్యోతి) నారిమణుల సంతోషం,** చైతన్యవంతమైన భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని ఐసీడీఎస్ సూపర్వైజర్ శివకుమారి పేర్కొన్నారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం రామచంద్రాపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ గీతా నరేందర్ అధ్యక్షతన మహిళా సంక్షేమ వారోత్సవాలు నిర్వహించారు. మహిళలకు గృహ హింస నిరోధక చట్టం, పోష్ యాక్ట్, సామాజిక సమానత్వంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఆపద సమయాల్లో తక్షణ రక్షణ కోసం 181, 100 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని వివరిస్తూ, సదస్సులో పాల్గొన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లలిత, పోలీస్ సిబ్బంది షరీఫ్, అంగన్వాడీ టీచర్ భగీరథమ్మ, ఆశా కార్యకర్త మాధవి, వార్డు సభ్యులు, కిశోర బాలికలు మరియు మహిళలు పాల్గొన్నారు.

## గోనే సంచుల్లో గోడు.. పట్టని అధికారులు

పక్షం రోజులైనా కదలని బస్తాలు

పక్షం రోజులైనా బస్తాలు ఆరుబయటే

- ఐకేపీ అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం



**అల్లాదుర్గం మే 27 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలంలోని చిల్వర్ ఐబీ చౌరస్తా వద్ద తూకం వేసిన బస్తాలను రైస్ మిల్లులకు తరలించడంలో ఐకేపీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి ధాన్యం తూకం వేసి పక్షం రోజులు గడిచినా రైస్ మిల్లులకు తరలించకపోవడంతో బస్తాలు ఆరుబయటే ఉండిపోయాయని రైతులు వాపోయారు. ఐకేపీ అధికారి రుక్మిణిని రైతులు నిలదీసి తమ సమస్యను వివరించారు.వర్షాకాలం మొదలయ్యేలోపు వెంటనే ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించి తమను నష్టాల నుంచి కాపాడాలని రైతులు కోరుతున్నారు. అధికారులు స్పందించి త్వరగా చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## అన్నదాత అలిగితే.. జగమంతా ఉపవాసమే!

**కూలి పెంచాలని కొందరు.. వేతనాలు చాలవని మరికొందరు.. మద్దతు ధర కోసం 'కర్షకుడి' రోదనలు**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి) సమాజంలో** ప్రతి ఒక్కరికీ తమ హక్కులు తెలుసు.. తమ శ్రమకు తగ్గ ప్రతిఫలం కావాలని పోరాడటమూ తెలుసు. కార్మికులు జీతాలు సరిపోవడం లేదని రోడ్డెక్కుతారు, ప్రభుత్వ అధికారులు వేతనాలు పెంచాలంటూ ధర్నాలు చేస్తారు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్యాకేజీలు చాలవంటూ నిరసనలు వ్యక్తం చేస్తారు. కానీ, వీరందరి కంటే మిన్నగా.. నిత్యం నిప్పుల చుట్టలాంటి ఎండలో, వణుకు పుట్టించే చలిలో తన రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి అన్నం పెట్టే రైతన్న దీన పరిస్థితి మాత్రం ఏటా దారుణంగా మారుతోంది. కూలీలు అలిగితే కొద్దిరోజులు.. అన్నదాత అలిగితే యావత్ ప్రపంచం కల్లోలమే జీతాలు ఇవ్వడం లేదని ఉద్యోగులు విధులను, పనులను బహిష్కరిస్తే కొన్ని రంగాలు కాసేపు స్తంభించిపోవచ్చు. అంతమాత్రాన దేశం పడిపోయేదేమీ ఉండదు. కానీ, అదే అన్నదాత ఆరుగాలం శ్రమించి పంట పండించడం ఒక్క సీజన్ మానేస్తే.. యావత్ ప్రపంచం ఆకలితో కల్లోలమైపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఐటీ రంగం నిలిచినా, కార్మాగారాలు మూతపడినా మనిషి బ్రతకగలడు గానీ, కర్షకుడు నాగలి పక్కనబెడితే మానవాళి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ఇదే నేటి నగ్నసత్యం! మద్దతు ధర కోసం రాస్తారోకోలా ఇంతటి గొప్ప సత్యాన్ని సమాజం, పాలకులు పూర్తిగా మర్చిపోయారు. అందరి జీతాలు వాటంతట అవే పెరుగుతుంటే.. తాము పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, సరైన సమయంలో ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు రోడ్లపైకి వచ్చి రాస్తారోకోలు చేయాల్సి రావడం ఈ దేశ దౌర్భాగ్యం. ఐకేపీ కేంద్రాల్లో నెలల తరబడి తూకం కోసం వేచి చూస్తూ, అకాల వర్షాలకు పసిడి గింజలు తడిసి ముద్దవుతుంటే గుండెలు పగిలేలా రోదించడం పాలకుల ఉదాసీనతకు అద్దం పడుతోంది.కూలికి ఉన్న విలువ.. కూడు పెట్టే రైతుకు లేదా సమాజంలో అన్ని వర్గాల డిమాండ్లను నెరవేర్చే ప్రభుత్వాలు.. అందరికీ అన్నం పెట్టే అన్నదాత కన్నీటిని మాత్రం ఎందుకు తుడవడం లేదు? కూలీకి ఉన్న విలువ, సాఫ్ట్‌వేర్ శ్రమకు ఉన్న గుర్తింపు.. రాత్రింబవళ్లు శ్రమించే కర్షకుడికి ఎందుకు దక్కడం లేదు? కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల సాకులు పక్కనబెట్టి, తడిసిన ధాన్యాన్ని సైతం మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతుకు తక్షణ భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది. దేశానికి వెన్నుముక లాంటి రైతన్నను నిర్లక్ష్యం చేయడం అంటే.. యావత్ దేశ భవిష్యత్తును ఆకలి కోరల్లోకి నెట్టడమే అవుతుంది.

## మండలంలోని మొక్కజొన్న రైతుల కోసం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి,,,,

**మండల పట్టణ బిజెపి నాయకుల వినతి,,,, ఎమ్మార్వో కు కొనుగోలు కేంద్రపై వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు,,,,,**

**ప్రజా జ్యోతి రామాయంపేట మే 27** రామాయంపేట తహసిల్దార్ కు జొన్నలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని విన్నపత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆర్ దిలీప్ కుమార్ దిలీప్ కుమార్ ఆధ్వర్యం లో డిప్యూటీ ఎమ్మార్వో గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు అక్కన్నపేట సర్పంచ్ బిక్కయ్య గారి యాదగిరి దంతపల్లి సర్పంచ్ మస్కూరి బాలరాజు ర్లైలాపూ ర్ ఉప సర్పంచ్ ప్రశాంత్ అక్కన్నపేట మాజీ సర్పంచ్ సిద్ధ రాము లు పట్టణ మాజీ అధ్యక్షుడు భానుచందర్ యు మోర్చా అధ్య క్షులు నాగరాజు ఓబీసీ జిల్లా నాయకులు నవత్ రాజేం ద్రప్ర సాద్ కె వినయ్ సంతోష్ పట్టణ నాయకులు నితిన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు .

# రంగంపేటలో రోడ్డెక్కిన రైతులు








**రంగంపేటలో రోడ్డెక్కిన రైతులు**

**సీఎం డౌన్ డౌన్ అంటూ రైతుల నినాదాలు**

**రెండు గంటల పాటు మెదక్ సంగారెడ్డి రహదారిపై రాస్తారోకో.**

**స్తంభించిన వాహనాలు.. ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు**

**కొల్చారం (ప్రజాజ్యోతి )మే 27:** ఆరు గాలం కష్టపడి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని రంగంపేట సొసైటీ చైర్మన్ అరిగె రమేష్ కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి, మండల యువత బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు తునుకులపల్లి సంతోష్ రావు, రంగంపేట సర్పంచ్ స్వర్ణలత విజయకుమార్, కోనాపూర్ సర్పంచ్ మోత్కూ జ్యోతి మల్లేశం లు ఆరోపించారు. రైతే రాజుని చేస్తానని పొగడ్తలు పలికి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు వాణిజ్య వ్యాపార కేంద్రమైన రంగంపేట బస్టాండ్ వద్ద మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించి తడిసి ముద్దయిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ చారి ఎస్సై అహ్మద్ మోహినదీన్ లు ధర్నా చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి ఎంత నచ్చజెప్పినా ఫలితం లేకుండా పోయింది అలాగే రాస్తారోకో చేశారు. వారం రోజుల నుండి రంగంపేట సహకార సంఘం పరిధిలో ఏర్పాటుచేసిన రంగంపేట, పైతర, తుక్కాపూర్, కొనాపూర్, మాందాపూర్ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం లారీలు రాకపోవడంతో బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాలకు దాన్యం తడిసి ముద్దయింది. దీంతో ఆగ్రహించిన రైతన్నలు ఒక్కసారిగా మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై రాస్తారోకో కు దిగారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు నిర్లక్ష్యం మూలంగా ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రంగంపేటకు వచ్చి ధాన్యం తరలింపు పై స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని రైతులు భీష్మించుకు కూర్చున్నారు. కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస చారి, ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ లు రైతుల వద్దకు వచ్చి నచ్చజెప్పినప్పటికీ రైతులు ఆందోళన విరమించలేదు. జిల్లాస్థాయి అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇస్తే తప్ప ఆందోళన విరమించేది లేదన్నారు. దీంతో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జగదీష్, జిల్లా పౌరసరఫరల శాఖ అధికారి నిత్యానందం రంగంపేటకు చేరుకొని ప్రతిరోజు లారీలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని వారం రోజుల్లో కొనుగోలు కేంద్రంలో మొత్తం ధాన్యం తరలిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు అరిగె రమేష్, ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, సర్పంచ్ల ఫోరం మండల శాఖ అధ్యక్షులు రవితేజ రెడ్డి, యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు సంతోష్ రావు, రంగంపేట సర్పంచ్ అరిగె విజయ్ స్వర్ణలత, ఉపసర్పంచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లలు దాటేలా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

**అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఏడుపాయల వన దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకున్న మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ దంపతులు**





**మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి ) మే 27:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని దేవస్థాన అభివృద్ధికి తన వంతు నిరంతరం కృషి చేస్తానని మెదక్ శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ స్పష్టం చేశారు. బుధవారం వనదుర్గ మాతను ఎమ్మెల్యే సతీమణితో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ, "ఏడుపాయల అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాల ని, జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నా ను. దేవస్థాన అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తాం" అని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాపన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేందర్ గౌడ్,మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధికా భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ,భరత్ గౌడ్,కౌన్సిలర్స్ దేవస్థాన కార్యనిర్వహణాధికారి, సిబ్బంది సూర్య శ్రీనివాస్ గౌడ్ , మధు సుదన్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# వాన దెబ్బకు విలవిల్లాడుతున్న అన్నదాత







గోనె సంచుల్లో గోడు.. ఆరని ధాన్యం, తీరని కష్టం

అల్లాదుర్గంలో తడిసిముద్దయిన వరి బస్తాలు

కొనుగోలు జాప్యంపై అన్నదాతల ఆగ్రహం

**అల్లాదుర్గం మే 27 (ప్రజాజ్యోతి)**అల్లాదుర్గం మండలంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో రైతుల వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. చిల్వర్ ఐబీ చౌరస్తా వద్ద గోనే సంచుల్లో నింపి ఉంచిన ధాన్యం బస్తాలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రాల్లో అధికారులు సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్లే తమ పంట నష్టపోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. వారం రోజులుగా ధాన్యం బస్తాలు ఆరుబయటే ఉంచామని, అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంట కళ్లముందే తడిసిపోతే ఎలా వడ్లు మొలకెత్తితే ఇక మాకు మిగిలేదేముంది" అంటూ రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం బస్తాలు కుప్పలుగా పోసి ఉన్నాయి. టార్పాలిన్ కవర్లు ఉన్నా హఠాత్తుగా కురిసిన వర్షానికి అవి సరిపోలేదు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టే ప్రయత్నంలో రైతులు నిమగ్నమయ్యారు. తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

# కల్లాల్లో వర్షపు నీరు.. కర్షకుడి కంట కన్నీరు!





నెల దాటినా కదలని తూకం.. అకాల వర్షానికి నీటిపాలైన ఆరుగాలం శ్రమ

ఆగ్రహోదగ్రులైన అన్నదాతలు.. జిల్లావ్యాప్తంగా రోడ్లపై బైఠాయించి రాస్తారోకోలు

**మెదక్/నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ఆరుగాలం చెమటను ధారబోసి, రాత్రింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా కాపాడిన పంటను ఐకేపీ కేంద్రాలకు తీసుకురావడం ఒక ఎత్తైతే.. అక్కడ తూకం వేయించుకోవడం కర్షకుడికి నరకప్రాయంగా మారింది. దేశానికి వెన్నుముక రైతన్న అంటూ వేదికలపై పాలకులు గుప్పించేవన్నీ వట్టి కాగితపు నినాదాలేనని క్షేత్రస్థాయి వాస్తవాలు నిరూపిస్తున్నాయి. ఏళ్లు గడుస్తున్నా, ప్రభుత్వాలు మారుతున్నా బతుకు దెరువు కోసం పోరాడే అన్నదాత తలరాత మాత్రం మారడం లేదు.

**నెల రోజులుగా కేంద్రాల్లోనే మగ్గుతున్న ధాన్యం**

జిల్లా వ్యాప్తంగా వరి కోతలు పూర్తయి నెల రోజులు దాటుతున్నా, కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వ యంత్రాంగం చూపిన అలసత్వం, ప్రణాళికా రాహిత్యం ఇప్పుడు సాగును తీవ్ర సంక్షోభంలోకి నెట్టేసింది. కొనుగోలు కేంద్రాల్లో మిల్లింగ్ ఆర్డర్లు, గన్నీ బ్యాగుల కొరత సాకుతో తూకం వేయడంలో తీవ్ర జాప్యం చేశారు. దీంతో ఓపెన్ మార్కెట్ యార్డుల్లో, రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కుప్పలు పేరుకుపోయి ఎండకు ఎండి, నిలువునా మగ్గిపోయాయి.

**అధికారుల నిర్లక్ష్యం.. ఆరుగాలం శ్రమ నీటిపాలు..**

ఈ నిస్తేజ వాతావరణం మధ్యే మంగళవారం రాత్రి అకస్మాత్తుగా విరుచుకుపడిన అకాల వర్షం కోట్లాది రూపాయల శ్రమను మట్టిపాలు చేసింది. కనీసం ధాన్యం కుప్పలపై కప్పుకోవడానికి తార్పాలిన్లు కూడా లేకపోవడంతో వేలాది క్వింటాళ్ల ధాన్యం నీట మునిగింది. కళ్లముందే తమ కష్టం కొట్టుకుపోతుంటే, చేతికందివచ్చిన పంట చేజారిపోతుంటే రైతులు గుండెలవిసేలా రోదిస్తూ తమ కన్నీటి గాథలను వెళ్లబోశారు.

**రోడ్లెక్కిన రైతాంగం.. జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు!**

పాలకుల నిర్లక్ష్యానికి తాము బలికావాల్సి వస్తోందని ఆగ్రహించిన లిఅన్నదాతలులి బుధవారం ఉదయం నుంచే రోడ్లపైకి వచ్చారు. జిల్లావ్యాప్తంగా ప్రధాన రహదారులపై బైఠాయించి రాస్తారోకోలు నిర్వహించారు. తడిసిన ప్రతి చివరి గింజనూ ఎలాంటి తరుగు, నిబంధనల సాకులు లేకుండా కనీస మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు కొనసాగించారు.

**రైతుకు కావాలి తక్షణ భరోసా..**

దేశానికి అన్నం పెట్టే కర్షకుడిని ప్రతి కొనుగోలు సీజన్ లోనూ ఇలా రోడ్డుపై నిలబెట్టి కన్నీరు పెట్టించడం పాలకుల ఉదాసీనతకు అద్దం పడుతోంది. వాతావరణ శాఖ అకాల వర్షాల హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, కొనుగోలు కేంద్రాల్లో కనీస స్థాయిలో తార్పాలిన్లు అందుబాటులో ఉంచకపోవడం.. రవాణా వ్యవస్థను వేగవంతం చేయకపోవడం పాలకుల వైఫల్యమే. ఇప్పటికైనా ప్రభుత్వం నిబంధనల సాకులు పక్కనబెట్టి, తడిసిన ధాన్యాన్ని సైతం మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతుకు తక్షణ భరోసా కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## రామాయంపేట తహసిల్దార్

కుజొన్నలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని విన్నపత్రం సమర్పించడం జరిగింది రామాయంపేట మండలంలోని దంతపల్లి కాట్రాల కిషన్ తండా లక్ష్మాపూర్ ప్రాంతాల్లో 300 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న వేసి కొనుగోలు లేక కాలాలలో తడిసి ముద్ద అవుతున్నాయని వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు లేకుంటే నష్టపరిహారాలు అందించవలసిన బాధ్యత ప్రభుత్వం అన్నారు అకాల వర్షాల్లో రైతులు ఇబ్బందులకు గురవుతున్న ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించకపోవడం శోచనీయమన్నారు వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోతే రైతులతో కలిసి బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని వారు హెచ్చరించారుఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆర్ దిలీప్ కుమార్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వో గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి దంతపల్లి సర్పంచ్ మస్కూరి బాలరాజు రైలాపూర్ ఉప సర్పంచ్ ప్రశాంత్ అక్కన్నపేట మాజీ సర్పంచ్ సిద్ధ రాములు పట్టణ మాజీ అధ్యక్షుడు భానుచందర్ యు మోర్చా అధ్యక్షులు నాగరాజు ఓబీసీ జిల్లా నాయకులు నవత్ రాజేంద్రప్రసాద్ కె వినయ్ సంతోష్ పట్టణ నాయకులు నితిన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు .ద

## జనుము విత్తనాల పంపిణీ ప్రారంభం



**రాయికోడ్ మే 27 (ప్రజాజ్యోతి):** ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం రాయికోడ్ ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో ప్రారంభించారు. రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 2.20 ఎకరాలకు ఒక బ్యాగు చొప్పున గరిష్ఠంగా నాలుగు బ్యాగులు రైతులకు అందజేయనున్నారు. విత్తనాల పంపిణీ కోసం రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను తీసుకువచ్చి ముందుగా పర్మిట్ పొందాలని సూచించారు. జనుము 40 కిలోల బ్యాగు ధర రూ.3110గా నిర్ణయించగా, ప్రస్తుతం సుమారు 250 బ్యాగులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సారిక, వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిల్, శివ,అర్చన,ఆత్మ సిబ్బంది రమేష్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులందరికీ బక్రీద్ శు భాకాంక్షలు.

**బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** ముస్లిం సోదర సోదరీమణులకు తోగర్ పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం ఈ బక్రీద్ పండుగ. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ...భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా మరియు తగు జాగ్రత్తలతో జరుపుకోవాలని కోరుకుంటున్నానని, ఆ అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలశిస్తూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# బక్రీద్ సందర్భంగా మెదక్ పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్







**శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి :**
**అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

**మెదక్( ప్రజాజ్యోతి) మే 27:** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టం చేసిన పోలీసులు బుధవారం సాయంత్రం మెదక్ పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మెదక్ అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజల్లో భద్రతా భావన కల్పించారు.మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ అంబేద్కర్ చౌరస్తా, రాందాస్ చౌరస్తా, పొట్టి శ్రీరాములు విగ్రహం, చామన్ ప్రాంతాల మీదుగా తిరిగి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా ప్రధాన కూడళ్లు, సున్నిత ప్రాంతాల్లో పోలీసులు పహారా నిర్వహిస్తూ పరిస్థితులను సమీక్షించారు. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రజలు శాంతియుతంగా, సామరస్య వాతావర ణంలో జరుపుకోవాలని కోరారు. జిల్లాలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. అనుమానా స్పద వ్యక్తులు, వస్తువులు కనిపించిన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా డయల్-100 కు సమాచా రం ఇవ్వాలని సూచించా రు. సామాజిక మాధ్యమా ల్లో వచ్చే వదంతులు, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, శైలేందర్, రామకృష్ణ, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బక్రీద్ బందోబస్త్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు






**స్పందనలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు**
**పికెట్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలి**
**అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

**మెదక్ (ప్రజాజ్యోతి) మే 27 :** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. బుధవా రం జిల్లా పోలీస్ కార్యాల యంలో బందోబస్త్ విధుల కు హాజరైన పోలీసు సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సిబ్బంది తమకు కేటాయించిన డ్యూటీ పాయింట్లలో సమయానికి హాజరై అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతిభద్రత లను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.డయల్-100 వాహనాలు అత్యవసర ఘటనలకు వేగంగా స్పందించాలని పేర్కొన్నా రు. స్పందనలో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పికెట్ విధుల్లో ఉన్న సిబ్బంది అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే ఉన్నతాధికారు లకు సమాచారం అందించాలని ఆదేశించా రు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో విధుల్లో ఉన్న సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, సమయానికి నీరు తాగుతూ జాగ్రత్తలు పాటించాలని సూచించా రు. విధి నిర్వహణలో నిష్పక్షపాత ధోరణితో వ్యవహరించాలని తెలిపారు.కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు సందీప్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రేణుక రెడ్డి, కృష్ణమూర్తి, మహేష్, రామకృష్ణ, శైలేందర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం

**అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి :**
**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**ప్రజా జ్యోతి సంగా రెడ్డి** స్టాఫ్ రిపోర్టర్: రైతులు ఎలాంటి ఆందోళన చెంద వద్దని, చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ భరోసా ఇచ్చారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా రైతులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం సంగారెడ్డి మండలం కులబ్‌గూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఉన్న ధాన్యం తడిచిందా లేదా అన్న విషయాన్ని స్వయంగా పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని,జిల్లా యంత్రాంగం అన్ని వేళలా రైతులకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. ధాన్యం తూకం వేసిన వెంటనే లారీలతో పాటు అవసరమైతే ట్రాక్టర్ల ద్వారా కూడా రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బంది కలగకుండా ఏవేని సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జీలకు సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకొని ధాన్యంకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట సంగారెడ్డి తహసీల్దార్ జయరాం ఉన్నారు.

## బీబీపేట్ గ్రామం లో పెన్షనర్లకు ముఖ గుర్తింపు ప్రక్రియ షురూ. పంచాయతీ సెక్రటరీ రంగయ్య



**కల్హే ర్. 27.మే. ప్రజా జ్యోతి** బీబీపేట్ గ్రామంలో పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శి రంగయ్య ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్) ప్రక్రియను చేపట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెన్షన్ల పంపిణీలో పారదర్శకత కోసం ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల బయోమెట్రిక్, ముఖ గుర్తింపు వివరాలను నమోదు చేశారు. లబ్ధిదారులు ఈ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని కార్య దర్శి సూచించారు.

# మండలంలోని మొక్కజొన్న రైతుల కోసం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి,,,,





**మండల పట్టణ బిజెపి నాయకుల వినతి,,,,**

**ఎమ్మార్వో కు కొనుగోలు కేంద్రపై వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు,,,,**

**ప్రజా జ్యోతి రామాయంపేట మే 27** రామాయంపేట తహసిల్దార్ కు జొన్నలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని విన్నపత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆర్ దిలీప్ కుమార్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వో గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి దంతపల్లి సర్పంచ్ మస్కూరి బాలరాజు రైలాపూర్ ఉప సర్పంచ్ ప్రశాంత్ అక్కన్నపేట మాజీ సర్పంచ్ సిద్ధ రాములు పట్టణ మాజీ అధ్యక్షుడు భానుచందర్ యు మోర్చా అధ్యక్షులు నాగరాజు ఓబీసీ జిల్లా నాయకులు నవత్ రాజేంద్రప్రసాద్ కె వినయ్ సంతోష్ పట్టణ నాయకులు నితిన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు .

# గీతంలో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీ.ఎడ్.కు శ్రీకారం

## 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం

## ఎన్‌సిఈటీ అర్హత తప్పనిసరి



**పటాన్ చెరు/ ప్రజాజ్యోతిదహైదరాబాద్** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 2026 -27 విద్యా సంవత్సరం నుంచి నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ఐటీఈపీ)ను ప్రారంభిం చనుంది. ఈ కార్య క్రమం ద్వారా బి.ఏ.-బి.ఎడ్., బి.ఎస్సీ. -బి.ఎడ్. డ్యూయల్ డిగ్రీ కోర్సులను అందిం చను న్నట్లు స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ వెల్లడించారు. భారత జాతీయ విద్యా విధానం-2020లో భాగంగా ఈ కోర్సులను ప్రవేశపెడు తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ అనంతరం విద్యార్థులకు ఒకేసారి సబ్జెక్టు పరిజ్ఞానం, వృత్తిపరమైన బోధనా నైపుణ్యాలను అందించేలా ఈ కోర్సును రూపొందించినట్లు ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే నైపుణ్యవంతులైన ఉపాధ్యాయులను తయారుచేయడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని వివరించారు. ఈ నాలుగేళ్ల కోర్సులో బోధనా పద్ధతులు, తరగతి గది నిర్వహణ, విలువల ఆధారిత విద్య, సమ్మిళిత విద్య, బాల్యదశ విద్య, ప్రాథమిక అక్షరాస్యత, భారతీయ సంస్కృతి, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇస్తారని తెలిపారు. కొత్త విద్యా విధానంలోని పాఠశాల నిర్మాణానికి అనుగుణంగా ఉపాధ్యాయులను తీర్చిదిద్దే విధంగా పాఠ్య ప్రణాళిక రూపొందించబడిందన్నారు.దేశవ్యాప్తంగా సుమారు 223 విద్యాసంస్థల్లో ఈ కోర్సు అందుబాటులో ఉండగా, దాదాపు 16,950 సీట్లు లభ్యమవుతున్నాయని తెలిపారు. ప్రవేశాలు జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఎన్‌సిఈటీ-2026లో సాధించిన అర్హత ఆధారంగా కల్పించబడతాయని పేర్కొన్నారు.

## గడ్డపోతారం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**జిన్నారం/ప్రజాజ్యోతి** పటాన్ చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం, లక్ష్మీపతిగూడెం, వావిలాల, గడ్డ పోతారం, అల్లి నగర్, కిస్టాయపల్లి, ఖాజీపల్లి, జిఎంఆర్ కాలనీలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక మున్సిపల్ పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. హాజరైన మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

**కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం**

**నిల్వ ఉండకూడదు.తాసిల్దార్ అశోక్**




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల సొసైటీ కేంద్రంలోని కొండాపూర్, గొల్లపల్లి,తెర్పోల్, మల్కాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ అశోక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షం కురిసిన కారణంగా ధాన్యం తడిసిందా అనే విషయాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచరాదని సొసైటీ కేంద్రాల సీఈఓ లకు సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా తాడిపత్రిలతో ధాన్యం సంచులను కప్పి ఉంచాలన్నారు. ధాన్యం రవాణా ఇబ్బందులు లేకుండా లారీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ధాన్యం సేకరణలో రైతులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తాసిల్దార్ వెంట సీఐ సుమన్ కుమార్ , ఎస్.ఐ సోమేశ్వరి, ఈవో సిరాజ్ సొసైటీ కేంద్రాల సీఈవోలు, ఆయా గ్రామ సర్పంచు పాల్గొన్నారు.

# వానొచ్చింది... రైతన్నకు కన్నీళ్లు తెచ్చింది!






**-అందోలులో అకాల వర్షాల బీభత్సం**
**-- నీటిలో మునిగిన ధాన్యం కుప్పలు**
**-- రోడ్లపైనే రైతుల ఆవేదన**

**అందోలు, మే27, (ప్రజాజ్యోతి):** అందోలు ప్రాంతంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షాలు రైతన్నను దెబ్బతీశాయి. ఎన్నో కష్టాలు పడి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిన సమయంలోనే భారీ వర్షం కురవడంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. ఎక్కడ చూసినా నీటిలో తడిసిన ధాన్యం కుప్పలు, వర్షంలోనే తార్పాలిన్లు కప్పుతున్న రైతులు, రహదారులపై వరుసగా నిల్వ చేసిన గోనె సంచులు కనిపిస్తూ హృదయ విదారక దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. చౌటకూరు మండలం సరాఫ్ పల్లి, అందోలు మండలం అల్మాయిపేట, వట్పల్లి మండలం కేరూర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు వర్షపు నీటితో చెరువులను తలపిస్తున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం తడవకుండా కాపాడుకోవడానికి రైతులు రాత్రింబవళ్లు ధాన్యం వద్దే మకాం వేస్తున్నారు. కొందరు రైతులు మోకాళ్ల లోతు నీటిలో నిలబడి ధాన్యాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుండగా, మరికొందరు వర్షంలోనే తడిసిన గోనె సంచులను మార్చుతూ కనిపించారు.

**కొనుగోలు కేంద్రాలా... లేక కష్టాల నిలయాలా**

కొనుగోలు కేంద్రాల్లో సరైన షెడ్లు, ధాన్యం నిల్వ సదుపాయాలు లేకపోవడంతో రైతులు రహదారులపైనే ధాన్యాన్ని నిల్వ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాత్కాలికంగా కప్పిన తార్పాలిన్లు గాలివానలకు ఎగిరిపోవడంతో ధాన్యం పూర్తిగా తడిసి పోయింది. కొన్ని చోట్ల తూకం వేసి నిల్వ ఉంచిన గోనె సంచులు తడిసిపోగా, మరికొన్నిచోట్ల ఆరబెట్టడానికి రోడ్లపై పోసిన ధాన్యం కుప్పల నుండి వర్షపు నీటి వరదకు కొట్టుకుపోవడం రైతుల గుండెల్ని ముక్కలు చేస్తోంది. కొనుగోలు సెంటర్ల వద్ద తడిసిన ధాన్యం కుప్పలను కాపాడుకునేందుకు బుధవారం ఉదయం నుంచి రైతులు పడుతున్న పాట్లు అందరినీ కలిచి వేస్తున్నాయి.

**పంట పండించాం... కానీ అమ్ముకునే పరిస్థితి లేదు**

"అప్పులు చేసి పంట పండించాం. ఇప్పుడు వర్షం వల్ల మొత్తం నష్టం వస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలి" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు వర్ష హెచ్చరికలు ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోలేదని రైతులు మండిపడుతున్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ తడిసిన ధాన్యం నాణ్యత తగ్గే ప్రమాదం ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వెంటనే నష్టాన్ని అంచనా వేసి పరిహారం ప్రకటించాలని, కొనుగోలు కేంద్రాల్లో అదనపు తార్పాలిన్లు, గోదాములు ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రస్తుతం అందోలు ప్రాంతంలో కనిపిస్తున్న దృశ్యాలు రైతన్న దుస్థితిని కళ్లకు కట్టినట్లుగా చూపిస్తున్నాయి.

# శేరిలింగంపల్లి నూతన జోనల్ కమిషనర్‌కు వినతి

**రామచంద్రాపురం:**



కాకతీయ నగర్ థీమ్ పార్కులో నెలకొన్న పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేష్ శేరిలింగంపల్లి నూతన జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్‌ను పుష్పానగేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాకతీయ నగర్ థీమ్ పార్కులో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పార్కులో వాచ్‌మెన్ల కొరత, కరెంట్ మీటర్ సమస్యలపై ప్రత్యేకంగా చర్చించి, వీలైనంత త్వరగా వీటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ పార్కు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ నుండి స్పష్టమైన హామీ లభించడంతో స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 7 లక్షల పంచాయతీ నిధుల దుర్వినియోగం..

**రెండు నెలలు గడిచినా చర్యలు శూన్యం**

**అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం**




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మునిదేవునిపల్లి గ్రామపంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. గ్రామపంచాయతీ ఖాతా నుంచి సుమారు ?7 లక్షల నిధులను ప్రైవేట్ వ్యక్తుల ఖాతాలకు బదిలీ చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు గ్రామస్తులు ఏప్రిల్ 10న జిల్లా కలెక్టర్, డీపీవో, ఎంపీడీవోలకు ఫిర్యాదు చేశారు. "పీర్లబాయి రిపేర్" పేరుతో పంచాయతీ తీర్మానం చేసి, సంబంధిత శాఖల అంచనాలు (ఎస్టిమేషన్) లేకుండానే పనులు చేయకముందే నిధులు డ్రా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై వార్తాపత్రికల్లో కథనాలు వెలువడటంతో ఏప్రిల్ 22న డీఎల్పీవో గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శితో సమావేశం నిర్వహించారు. నిధుల వినియోగంపై వివరణలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని అప్పట్లో తెలిపారు. అయితే దాదాపు రెండు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పనులు జరిగిన ప్రదేశాలను పరిశీలించకుండా కేవలం గ్రామపంచాయతీ కార్యాలయంలోనే విచారణ ముగించారని ఆరోపిస్తున్నారు. పంచాయతీ రికార్డులను కూడా సీజ్ చేశారని గ్రామస్తులు చెబుతున్నారు. జిల్లా పంచాయతీ అధికారులను వివరణ కోరగా, నివేదికను కలెక్టర్‌కు సమర్పించామని, తుది నిర్ణయం కలెక్టర్ తీసుకుంటారని తెలిపారు. అయితే స్పష్టమైన ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడం వెనుక అధికారుల ఆంతర్యం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన సమయంలో, మునిదేవునిపల్లిలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి సాధారణ బదిలీపై వేరే ప్రాంతానికి వెళ్లిపోవడం కూడా అనుమానాలకు తావిస్తోంది. ఈ నెల 30న బదిలీ ఆర్డర్ కాపీ రానుందని సమాచారం. "తప్పులు జరిగితే విచారణ చేసి చర్యలు తీసుకోవాలి గానీ, నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం దెబ్బతింటోంది" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ జరిపి, తప్పు చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్

# ఖేడ్ మున్సిపాలిటీలో పర్యటించిన చైర్మన్ నగేష్ షెట్కార్







**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 27 :** భారీ వర్షం కారణంగా ఏర్పడిన సమస్యలను పరిశీలించేందుకు నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్, కమిషనర్ ప్రశాంతితో కలిసి మున్సిపాలిటీలో బుధవారం పర్యటించారు. వర్షాల కారణం గా డ్రైనేజీలు నిండిపోవడం, రోడ్లపై నీరు నిల్వ ఉండడం, విద్యుత్ అంతరాయం ఏర్పడడం, కాలనీలలో నీటి సమస్యలు తలెత్తడం, గాలి దుమారం వల్ల వీధి లైట్లు నిలిచిపోవడం వంటి సమస్యలను వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు తాహేర్ అలీ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజాప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలు





**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల సమాఖ్య ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజాప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలు మహిళా సమైక్య భవనంలో జరుపుకోవడం జరిగింది. మండల సర్వసభ్య సమావేశం కి కొండాపూర్ మండల సమాఖ్యలోని 39 గ్రామ సంఘాల ఓబీ మెంబర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో మండల సమాఖ్య సాధించిన ప్రగతి నివేదిక పై చర్చించారు. 2026-27 సంవత్సరంలో చేయబోయే కార్యక్రమాల అమలుపై చర్చించడం జరిగింది. సంఘాల ద్వారా సాధించిన ప్రగతి వివరించారు. సంఘాలలో ఉండి లోన్స్ తీసుకొని వ్యాపారం చేసినవారు ఆర్థికంగా ఎదిగారని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అశోక్, డిపిఎం జాన్ కెనడీ, ఎంపీడీవో సౌమ్య, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## కల్హేర్: మండలం నికి మూడు పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు మంజూరు .

**కల్హే ర్. 27.మే. ప్రజా జ్యోతి** జిల్లాలోని మండలలి కేంద్ర మైన కల్హే ర్ పరిధిలోని మూడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా ఎంపికయ్యాయి. కల్హేర్, కృష్ణాపూర్, మార్డి ఎంపీపీఎస్ పాఠశాలలకు ప్రీ ప్రైమరీ స్కూల్ మంజూరు చేస్తూ విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. తమ పాఠశాల ప్రీ ప్రైమరీగా ఎంపిక కావడం పట్ల ఎంపీపీఎస్ కృష్ణాపూర్ ప్రధానోపాధ్యా యులు జగన్మోహన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని అనేక ప్రజలు



తమ పిల్లలకు పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన అభ్యసించడానికి మంచి సదవకాశం సద్వినియోగం చేసుకోగలరు

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి



**కల్హే ర్. 27.మే. ప్రజా జ్యోతి** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావును నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, పార్టీ భవిష్యత్తు కార్యా చరణపై వారు చర్చించారు. నియోజకవర్గ రైతులకు కలదు అసౌకర్యం గురించి సరైన సమయంలో ధాన్యాలను కొనుగోడు చేయడంలో విఫలమైంది అకాల వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ఆలసత్వం చూపుతుందని. కార్య క్రమంలో డిజిటల్ సభ్యత్వ నమోదు అసెంబ్లీ ఇన్చార్జి జైపాల్రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకట్రాములు, వెంకట్రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అకాల వర్షం.. తడిసిన ధాన్యం. దిక్కులు చూస్తున్న రైతాంగం వెంటనే ఆదుకోవాలని వినతి.



**కల్హే ర్. 27.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని అకాల వర్షాలు అన్నదాతలను ఆగం చేస్తున్నాయి. కల్హేర్ మండలంలోని జెంలా తండా ధాన్యం కొనుగో లు కేంద్రంలో అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి అప్పటికే తూకం వేసి ఉంచిన బస్తాల కింద నుంచి వరద నీరు ప్రవ హించడంతో ధాన్యం తడిసిపోయింది. అలాగే కేంద్రంలో ఆరబోసిన ధాన్యం కుప్పల కింద నుంచి కూడా నీరు వెళ్లడంతో ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించానికి అధికారులకు వర్షానికి తరిసిన కొనుగోలు చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుచున్నారు

# అకాల వర్షాలతో రైతులకు నష్టం కలగకుండా వేగంగా ధాన్యం మిల్లులకు తరలించాలి





**రెండు రోజుల్లోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, అకాల వర్షాలతో రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా తడిచిన ధాన్యాన్ని ప్రాధాన్యతగా మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ నుండి సంబంధిత శాఖల అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మండలాల వారీగా ధాన్యం కొనుగోళ్ల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం వర్షంతో నానిందా అన్న అంశంపై ఆరా తీశారు. తూకం పూర్తయిన వెంటనే ధాన్యాన్ని ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లారీలు సరిపడా లేనిచో ట్రాక్టర్ల ద్వారా వెంట వెంటనే మిల్లులకు తరలించాలని తెలిపారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమర్ధవంతంగా వినియోగించుకొని కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అన్ని మిల్లుల వద్ద తడిచిన ధాన్యాన్ని అన్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముందుగా వచ్చిన వాహనాలను ముందుగా అన్‌లోడ్ చేయాలని సూచించారు. రైతులకు ధైర్యం, భరోసా కల్పిస్తూ అందరూ సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా రెండు రోజులలోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అడిషనల్ కలెక్టర్ సంగీత మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద తగిన స్థాయిలో టార్పాలిన్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా వెంటనే మిల్లులకు తరలించాలని, లారీలు, ట్రాక్టర్లలో ధాన్యం బస్తాల పైభాగం, కింద భాగం టార్పాలిన్ కవర్లతో కప్పి తరలించాలని అధికారులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, సివిల్ సప్లై డీఎం, డీసీఎస్ఓ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ

## కిషోర్ బాలికల వికాసం. విద్య వైద్యం పెళ్లి విషయాలలో సంపూర్ణ అవగాహన. కలిగించిన అంగన్వాడి టీచర్లకు సన్మానం.





**కల్హే ర్. 27.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ - కల్హేర్, . మండలంలోని ఐకెపి భవన్లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా ఈరోజు స్థానిక అంగన్వాడీ టీచర్లకు సన్మానం చేయడం జరిగింది వారి ద్వారా కిషోర్ బాలికలు. పెండ్లి వయసు. వారికి కావాల్సిన అర్హతలు ఆరోగ్య పై జాగ్రత్తలు ప్రీ వయసులో ఇప్పుడు పిల్లలు ఏం చేయాలని అంశాలపై సమగ్ర అవగాహన కలిగించిన అంగన్వాడీ టీచర్లకు స్థానిక ఐకెపి అధికారి వంశీకృష్ణ శాలువులతో కప్పి అంగన్వాడీ టీచర్ సునీత మరియు నాగలక్ష్మి లకు సన్మానం చేయడం జరిగింది. ఏటీఎం కృష్ణ మాట్లాడుతూ వృద్ధ మహిళలకు పెన్షన్ సౌకర్యం ఒంటరి మహిళలకు పెన్షన్ వికలాంగులకు అన్ని రకాల సౌకర్యాలు కలిగించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని అలాగే స్త్రీల కొరకు ప్రత్యేకంగా ఉచిత బస్సు సౌకర్యం కలిగించడం జరిగిందని అట్టి సౌకర్యాలను స్త్రీలు ఉపయోగించుకుంటున్నారని ప్రజా పాలనలో భాగంగా ఆయన వివరించారు. మేళా ౘ జీవనో లోన్ మేళాలు- మండల ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం// ఈ సమావేశానికి అన్ని గ్రూపులకు చెందిన మహిళా సంఘాల్లో మహిళా సంఘం గ్రూప్ లీడర్లు తదితరులు పాల్గొని ఇట్టి సమావేశాన్ని విజయం చేశారు ఈ సమావేశంలో అధికారులు అనే అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి దిష్టి బొమ్మ దగ్ధం

**హైదరాబాద్ :** బిసి సామాజిక వర్గానికి చెందిన మంత్రి వాకిటి శ్రీహరిపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దురుసుగా ప్రవర్తించడాని బిసి సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బషీర్ బాగ్ చౌరస్తా లో మంత్రి శ్రీనివాసరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ , ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ మాట్లాడుతూ... క్యాబినెట్ మీటింగ్ అనంతరం సెక్రెటేరియట్ లో జరిగిన సమావేశంలో మంత్రి వాకిటి ఇచ్చిన పేపర్లను పొంగులేటి దురుసుగా అతనిపై పడేసి అవమానించారని అన్నారు. బిసిల పట్ల మంత్రి పొంగులేటి వైఖరి సరికాదన్నారు. గతంలో కూడా పిసిసి చీఫ్ పై అసత్య ప్రచారాలు చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బిసి నాయకుల పట్ల ఇలాంటి అవమానకర ఘటనలు జరుగుతుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తక్షణమే పొంగులేటి మంత్రి వాకిటి శ్రీహరికి క్షమాపణలు చెప్పాలని... లేనిపక్షంలో ఆయన ఇంటిని ముట్టడిస్తామని నీల వెంకటేష్ హెచ్చరించారు.

## బోయిన్‌పల్లి మార్కెట్ - అంబేద్కర్ నగర్ రహదారిలో ట్రాఫిక్ సమస్యపై ఎమ్మెల్యే శ్రీగణేష్ తక్షణ చర్యలు

బోయిన్‌పల్లి మార్కెట్ నుండి అంబేద్కర్ నగర్ రోడ్‌లో కూరగాయల దుకాణాలతో రోజూ ట్రాఫిక్ స్తంభించిపోయి అత్యవసర సమయంలో అంబులెన్స్‌లు కూడా బస్తీలోకి వెళ్లలేని దుస్థితి నెలకొందని బస్తీ వాసులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం ట్రాఫిక్, లా ౘ ఆర్డర్ పోలీస్ అధికారులతో కలిసి స్పాట్‌కి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. బస్తీ వాసులు, దుకాణదారులతో నేరుగా మాట్లాడి సమస్యను క్షుణ్ణంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుకాణదారులకు దుకాణాలన్నీ క్రమ పద్ధతిలోనే పెట్టుకోవాలని,రహదారిపై ట్రాఫిక్‌కు ఏమాత్రం అడ్డు పడొద్దని సూచించారు.అదేవిధంగా పోలీస్ అధికారులకు ఈ రోడ్‌లో వెంటనే అఅ కెమెరాలు ఏర్పాటు చేయాలని, దుకాణదారులకు, బస్తీ వాసులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు.ప్రజల ప్రాణాల కంటే ఏదీ ఎక్కువ కాదని, అంబులెన్స్‌లు నిరాటంకంగా వెళ్లేలా చూడటం తమ ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, సీఐలు తిరుపతి రాజు, శ్రీధర్ నాయక్, బస్తీ వాసులు, దుకాణదారులు పాల్గొన్నారు.

## సవాయిగూడెంలో రూ. 4 కోట్లతో సోలార్ ప్లాంట్.ఏర్పాటు.

**పనులను పరిశీలించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**వనపర్తి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన మహిళా వారోత్సవాల సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డివనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలో రూ. 4 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్ పనులను బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.వనపర్తి జిల్లాలో మొదటగా వనపర్తి మండలంలోని సవాయిగూడెం మరియు ఆత్మకూరు మండలాలకు ఈ సోలార్ ప్లాంట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని వడ్డీ లేని రుణాలను, ఆర్టీసీ బస్సులకు ఓనర్లను, అమ్మ ఆదర్శ పాఠశాలకు చైర్మన్గా, డీజిల్ బంకులకు ఓనర్లుగా, పాఠశాల విద్యార్థులకు బట్టలు కుట్టి వారిగా, పాఠశాలలో వంటలు చేసేవారిగా, క్యాంటీన్ నడిపేవారీగా, మహిళల పేరుపై రైసుమిల్ల ఏర్పాటు, గోదాంల నిర్మాణం, ఇలాంటి అనేక కార్యక్రమాలను చేపట్టి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు

# అభివృద్ధి బాటలో అందోల్







**విద్య, వైద్యం, పర్యాటక రంగాల్లో వరుస ప్రాజెక్టులు..**
**ప్రత్యేక మీడియా సమావేశంలో మంత్రి సేవలకు నాయకుల ప్రశంసలు..**
**దామోదర నాయకత్వానికి ప్రజల జేజేలు**
**చిత్రపటానికి క్షీరాభిషేకం, మిఠాయిల పంపిణీ**

**అందోలు, ప్రజాజ్యోతి:**అందోల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముందుచూపుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అందోల్-జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యాటకం తదితర రంగాల్లో మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. అందోల్ నియోజకవర్గంలో మంత్రి చేపడుతున్న అభివృద్ధి పనులపై బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందోల్ ప్రాంతానికి అధునాతన ఆసుపత్రి, వైద్య కళాశాల ఏర్పాటుతో పాటు ఇటీవల నర్సింగ్ కళాశాల మంజూరుకు రూ.57 కోట్ల పరిపాలనా అనుమతులు సాధించడం మంత్రి దామోదర చొరవకే నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ యువతకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించి భవిష్యత్తును బలోపేతం చేయాలనే సంకల్పంతో మంత్రి పని చేస్తున్నారని తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధిపై ప్రతిరోజూ నాయకులతో సమీక్షలు నిర్వహిస్తూ ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, అందోల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా మార్చేందుకు కట్టుదిట్టమైన కార్యాచరణతో ముందుకెళ్తున్నారని చెప్పారు. అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో స్థానిక పట్టణంలో బహదూర్ ఫంక్షన్ హాల్, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, అందోల్ చెరువు కట్ట సుందరీకరణ, బతుకమ్మ ఘాట్ ఏర్పాటు, దూల్ చెరువు కట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా సౌకర్యాల కల్పన వంటి పనులు ప్రజలకు మేలు చేసే అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని వివరించారు. మంత్రి దామోదర రాజనర్సింహపై ఈ ప్రాంత ప్రజలకు ఉన్న అభిమానానికి నిదర్శనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పట్టణంలోని ప్రధాన కూడలిలో మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకుంటూ మంత్రి చేస్తున్న సేవలను కొనియాడారు. అందోల్ నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయల నిధులతో సమగ్రంగా అభివృద్ధి చేయాలనే మంత్రి సంకల్పాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అభినందించారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా మంత్రి చేస్తున్న కృషి చారిత్రాత్మకమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయం చైర్మన్ అంజయ్య, అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ, మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ చైర్మన్లు సురేందర్ గౌడ్, గూడెం మల్లయ్య, కౌన్సిలర్లు గడ్డి అరుణ్ కుమార్, కోషికే రాజశేఖర్, తోట్ల రామకృష్ణ, రాచకొండ జ్యోతి, ప్రదీప్ గౌడ్, కొత్త గల్ల మాధవి శ్రీనివాస్, పట్లోళ్ల రేఖా ప్రవీణ్, కొరబోయిన సరస్వతి నాగరాజు, అల్లే మంజుల శ్రీకాంత్, ఊర్మిళ దుర్గేష్, పట్లోళ్ల శ్రీనివాస్, నేనావత్ మేఘరాణి సైలన్, కో ఆప్షన్ మెంబెర్స్ జీషాన్, పిట్ల భాగ్యలక్ష్మి లక్ష్మణ్, మ్యాతరి ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి శివరాజ్, ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సునీల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, డాకూరి శ్రీనివాస్, కుమ్మరి భాస్కర్, లక్ష్మినారాయణ, వీరేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి నమ్మకమైన కార్యకర్త ఉండటం వలనే ఈ జన ప్రభంజనం..

**ఎమ్మెల్యే అమిలినేని ఎమ్మెల్యేగా సురేంద్ర బాబు రావడం మీ అదృష్టం..**
**జోనల్ ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డి**

ఘనంగా ముగిసిన మొదటి రోజు మహానాడు తెలుగుదేశం పార్టీకి అత్యంత కీలకమైన పసుపు సోదరులకు ప్రతిష్టాత్మకమైన పండుగ మహానాడుకు ఈ సారి వర్చువల్ విధానములో అది కూడా క్లస్టర్లలో నిర్వహించడం గొప్ప విశేషం..ఇలాంటి గొప్ప వర్చువల్ మహానాడుకు అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి గ్రామంలో జరిగిన వేడుకకు ముఖ్యఅతిథులుగా తెలుగుదేశం పార్టీ జోనల్ ఇంచార్జ్ రెడ్డప్ప గారి శ్రీనివాస రెడ్డి, పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, క్లస్టర్ నాగరాజులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నేటి సాయంత్రం పాల్గొన్నారు..ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి గారు మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతానికి ఎమ్మెల్యేగా సురేంద్ర బాబు రావడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు..కేంద్ర ప్రభుత్వం పూర్వోదయ పథకం ద్వారా బీటీపీ పథకానికి నిధులు కేటాయించారని, బీటీపీ కాలువలు పూర్తి చేసి మీ ఎమ్మెల్యే చేతుల మీదుగానే కృష్ణా జలాలు తీసుకువస్తారన్నారు..ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న ఒక్క అభివృద్ధి కూడా చేయలేని జగన్ మాటలను ఇక నమ్మకూడదని, మరో పదిహేను ఏళ్లపాటు టీడీపీ ప్రభుత్వం, ఇక్కడ ఎమ్మెల్యే అమిలినేని నిర్మాణ రంగంలో అపార అనుభవం కలిగిన వారని అలాంటి వారు ఎమ్మెల్యేగా ఉంటే తప్పకుండా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు..44 వసంతాల టీడీపీ పార్టీకి 30 ఏళ్ళు చంద్రబాబు నాయుడు గారు అధ్యక్షుడిగా, నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నారని నేడు మూడవ తరం నాయకుడు నారా లోకేష్ గారు ఆ బాధ్యతలు చేపట్టారని మరింత ఉత్సాహం కార్యకర్తల్లో వచ్చిందన్నారు..

## మహిళా రోగికి చైనా నుంచి రిమోట్ రోబో సర్జరీ

**హైదరాబాద్ :** చైనాలో ఉన్న వైద్యుడు హైదరాబాద్లోని మహిళ(57) మూత్రనాళానికి తొలిసారి రోబో సహాయంతో శస్త్రచికిత్స చేశారు. దాదాపు 3,900 కి.మీ. (వైమానిక) దూరంలో ఉన్నా... అధునాతన సాంకేతికత సాయంతో చేసిన ఈ రోబోటిక్ సర్జరీ వైద్యరంగంలో కొత్తదారులకు తలుపులు తెరిచింది. సంబంధిత వివరాలను హైదరాబాద్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ(ఏఐఎన్ఐయూ) బంజారాహిల్స్ ఎండీ, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ మల్లికార్జున, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ సయ్యద్ ఎండీ గౌస్ వెల్లడించారు. హైదరాబాద్కు చెందిన మహిళకు మూత్రనాళం ఇరుకుగా మారడంతో మూత్ర విసర్జనలో తరచూ ఇబ్బంది పడుతున్నారు. గతంలో స్టెంటింగ్ ద్వారా తాత్కాలిక ఉపశమనం కల్పించినా, సమస్య పునరావృతమైంది. పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం... సాధారణ మూత్ర ప్రవాహాన్ని పునరుద్ధరించడానికి యాంటీ రిఫ్లక్స్ యూరెటరిక్ ఇంప్లాంటేషన్ చేయాలని నిర్ణయించింది. రోబోటిక్ టెలిసర్జరీపై జరిగిన ఓ కాన్ఫరెన్స్ కోసం చైనాలోని వూహాన్ నగరానికి వెళ్లిన ఏఐఎనీయూ వైద్యుడు డాక్టర్ సయ్యద్ ఎండీ గౌస్... అక్కడి నుంచే హైదరాబాద్లో ఉన్న తమ రోగికి రోబో సాయంతో సర్జరీ చేసేందుకు సిద్ధమయ్యారు. "5జీతో అనుసంధానమైన రోబోటిక్ సాంకేతికతను ఉపయోగించి 100 మిల్లీ సెకన్ల కంటే తక్కువ లాటెన్సీ (అక్కడి నుంచి ఇక్కడికి సిగ్నల్స్ చేరే సమయం)తో ఈ నెల 18న సర్జరీని రియల్టైంలో పూర్తిచేశాం. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశాం. రోగి సమ్మతితోపాటు ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు తీసుకున్నాం. తర్వాత వూహాన్లోని టోంగ్జీ ఆసుపత్రిలో ఒక వైద్య బృందాన్ని, హైదరాబాద్లోని ఏఐఎనీ? ఆసుపత్రిలో మరో నిపుణుల బృందాన్ని సిద్ధంగా ఉంచాం. ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే రోగికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణమే హైదరాబాద్లోని వైద్యులు సర్జరీ పూర్తి చేసేలా ఏర్పాట్లు చేశాం. తొలుత హైదరాబాద్లోని రోగి దగ్గర రోబో చేతులు, హెచ్ఎ 3డీ కెమెరాలు అమర్చాం. వూహాన్ ఆసుపత్రిలో రోబో కన్సోల్ నుంచి రియల్ టైమ్-3డీ ఇమేజ్లు చూస్తూ రోబో చేతులను నియంత్రిస్తూ 90 నిమిషాల్లోనే సర్జరీని విజయవంతంగా పూర్తి చేశాం" అని డాక్టర్ గౌస్ వివరించారు. నిపుణుల కొరతను ఎదుర్కొంటున్న చిన్న పట్టణాల్లోని రోగులకు ఇలాంటి రిమోట్ కంట్రోల్ రోబో సర్జరీలు ఎంతో మేలు చేస్తాయని ఏఐఎనీ? ఎండీ డాక్టర్ మల్లికార్జున తెలిపారు.

## కొండాపూర్ ఆర్టీయే కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు

**రంగారెడ్డి :** కొండాపుర్ ఆర్టీఏ కార్యాలయం లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు డిఎస్పీ లు నలుగురు ఇన్స్పెక్టర్ ల ఆధ్వర్యంలో సోదాలు జరిగాయి. పెండింగ్ ఫైల్స్, వాహనాల రిజిస్ట్రేషన్స్ జరుగుతున్న తీరు, పై అధికారుల విచారణ జరిగింది. విధుల్లో వున్నా అధికారులను, ఫైల్స్ ను ఏసీబీ అధికారులు పరిశీలించారు. ఆర్టీఏ ఏజెంట్స్, డ్రైవింగ్స్ స్కూల్ నిర్వాహకులను విచారించారు. ఎజెంట్స్ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్,ఇతర రిజిస్ట్రేషన్స్ అక్రమంగా నడుస్తున్నాయనే సమాచారంతో తనికీలు నిర్వహించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న డాగ్ స్క్వాడ్ ట్రాకర్‌ను "లైకా"ను పరిశీలించిన జిల్లా ఎస్పీసునిత రెడ్డి,

**వనపర్తి :** హైదరాబాద్ పోలీసు వెటర్నరీ ఆసుపత్రిలో ఐదు రోజులపాటు చికిత్స× లైకా ఆరోగ్య పరిస్థితిని సమీక్షించిన జిల్లా ఎన్నో మర్డర్, దొంగతనం కేసుల విచారణలో కీలక పాత్ర పోషించిన ట్రాకర్×వనపర్తి జిల్లా పోలీసు శాఖలో డాగ్ స్క్వాడ్ విభాగానికి చెందిన ట్రాకర్ "లైకా" గత పదేళ్లుగా జిల్లాలో జరిగిన ఎన్నో మర్డర్, దొంగతనం మరియు ఇతర క్లిష్ట కేసుల విచారణలో కీలక పాత్ర పోషించి పోలీసుశాఖకు విశేష సేవలు అందించిందని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్.తెలిపారు.డాగ్ స్క్వాడ్ విభాగానికి